

ఆలయ ఆవరణలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న విష్ణువర్ధన్‌రెడ్డి

రేపటి నుంచి పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవాలు

బంజారాహిల్స్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి ఆలయం 31వ వార్షికోత్సవాలు ఫిబ్రవరి 2 నుంచి ప్రారంభం కానున్నాయి. ఆ రోజు ఉదయం ఉదయం పెద్దమ్మతల్లికి అభిషేకం, మంత్రపుష్పం, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, రుత్విగ్వరణం, యాగశాల ప్రవేశం, ధ్వజారోహణం, అఖండ దీపారాధన, వేద పారాయణం, నవగ్రహజపములు, రుద్రాభిషేకం.. సాయంత్రం అమ్మవారి ఉత్సవమూర్తి పల్లకీ సేవ నిర్వహిస్తారు. 3న మండల పూజలు, వేదపారాయణం, అరుణ, పంచోపనిషత్, దేవీభాగవత, మహావిద్య, చండీపారాయణాదులు, సామూహిక లలితా సహస్రనామ కుంకుమార్చనలు జరుగుతాయి 4న దిక్పాలక భైరవ బలిహరణం, హంది పీఠాధిపతులు విద్యార ణ్యస్వామి చేతుల మీదుగా విమాన శిఖర కుంబాభిషేకం నిర్వహిస్తారు. సాయంత్రం అమ్మవారి రథోత్సవం ఉంటుంది. 5న అమ్మవారి ఉత్సవ మూర్తికి పుష్కరిణిలో అవభృథ స్నానంతో వార్షికోత్సవాలు ముగుస్తాయి. ఈ మేరకు వేడుకల ఏర్పాట్లను ఆలయ ఫౌండర్ ట్రస్టీ విష్ణువర్ధన్‌రెడ్డి పరిశీలించారు.



హెల్మెట్లను పంపిణీ చేస్తున్న డీసీపీ రాహుల్ హెగ్డే, ఏసీపీ కట్టా హరిప్రసాద్

ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించాలి

- డీసీపీ రాహుల్ హెగ్డే

బంజారాహిల్స్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, చాలా ప్రమాదాల్లో హెల్మెట్ అనేకమంది ప్రాణాలను కాపాడిందని పశ్చిమ మండలం ట్రాఫిక్ డీసీపీ రాహుల్ హెగ్డే అన్నారు. యూసుఫ్‌గూడలోని ప్రభుత్వ పాఠశాలలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని శనివారం విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ట్రాఫిక్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డీసీపీ విద్యార్థుల తల్లిదండ్రులకు హెల్మెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనదారులు రోడ్డు మీదకు వచ్చినప్పుడు క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం వల్ల రెండు నిమిషాలు ఆలస్యమైనప్పటికీ క్షేమంగా గమ్యాన్ని చేరుకుంటారని చెప్పారు. నగరంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో చాలావరకు అతివేగం, నిర్లక్ష్యం కారణంగా జరుగుతున్నాయన్నారు. కొంతమంది వింత పోకడల వల్ల తోటి ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నారులను స్కూల్లో దింపే సమయంలో తల్లిదండ్రులు వారి భద్రత విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ కట్టా హరిప్రసాద్, పాఠశాల హెడ్‌మాస్టర్ పరమేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



బాధితులకు ఫోన్‌లు అందజేస్తున్న జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరి

చోరీకి గురైన సెల్‌ఫోన్లు బాధితులకు అప్పగింత

బంజారాహిల్స్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): చోరికి గురైన సెల్‌ఫోన్లను జూబ్లీహిల్స్ పోలీసులు తిరిగి బాధితులకు శనివారం అప్పగించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో 15 మంది బాధితులు పలు ప్రాంతాల్లో సెల్ ఫోన్లు పోగొట్టుకున్నారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ కెమెరాలు, ఐఎంఈఐ నంబర్ ద్వారా కనిపెట్టి రికవరీ చేశారు. శనివారం బాధితులకు జూబ్లీహిల్స్ డివిజన్ ఏసీపీ వెంకటగిరి ఫోన్లను అప్పగించారు.

దంపతులపై పోకిరీల దాడి.. కేసు నమోదు

బంజారాహిల్స్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): తమ ఇంటి ముందు కూర్చోవద్దని వారించినందుకు కొంతమంది పోకిరీలు దంపతులపై బెల్టుతో దాడి చేయడంతో పాటు ఇంటి అద్దాలను పగులగొట్టారు. షేక్‌పేట ఖుతుబ్‌షాహీ ట్యూంబ్స్‌లో నివసించే ఖాతీజా బేగం, నదీమ్ మహమ్మద్ భార్యాభర్తలు. ఈ నెల 30న ఖాదీజా బేగంకు కడుపునొప్పి, వాంతులు కావడంతో ఆమెను భర్త ఆసుపత్రికి తీసుకువెళ్లి తిరిగి రాత్రి ఇంటికి వచ్చారు. తమ ఇంటి ఎదురుగా గుర్తు తెలియని నలుగురు పోకిరీలు కూర్చుని ఉండడం గమనించిన నదీమ్ వారిని వెళ్లిపోవాల్సిందిగా కోరాడు. ఈ విషయంలో పోకిరీలు నదీమ్ మధ్య గొడవ జరిగింది. పోకిరీలకు మద్దతుగా అమన్, అబూ షేర్ అనే ఇద్దరు వచ్చి నదీమ్, ఖాతీజా బేగంతో బెల్టుతో దాడి చేశారు. అడ్డుకోబోయిన మోహిని అహ్మద్‌ను సైతం కొట్టడంతో పాటు ఇంటి కిటికీ అద్దాలను ధ్వంసం చేశారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఫిలింనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైద్యుడి సెల్‌ఫోన్ అపహరణ

బంజారాహిల్స్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): క్యాబ్‌లో వెళ్తున్న వైద్యుడి చేతిలోని సెల్‌ఫోన్‌ను గుర్తుతెలియని యువకులు అపహరించుకుపోయారు. కేరళకు చెందిన డాక్టర్ శ్యామ్ బాలసుబ్రమణ్యం ఓ పరీక్ష రాసేందుకు ఈనెల 15న నగరానికి వచ్చాడు. అదే రోజు క్యాబ్‌లో బంజారా హిల్స్ రోడ్ నంబర్ 12 మీదుగా వెళుతుండగా ఇద్దరు యువకులు వాహనాన్ని అడ్డగించి అతని చేతిలో ఉన్న మొబైల్ లాక్కొని పారిపోయారు. ఆస్పత్రిలో రోగుల సంఖ్య ఎక్కువగా ఉండడంతో కేరళకు వెళ్లిన ఆయన ఈ నెల 30న తిరిగి వచ్చి బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కారులో పెట్టిన బ్యాగులు మాయం

బంజారాహిల్స్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): కారులో పెట్టిన బ్యాగులు మాయమైన ఘటన బంజారా హిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. మాదాపూర్ డీఎస్ఆర్ ఫార్చ్యూన్ ప్రైమ్ అపార్టుమెంట్స్‌లో నివసించే కోనేరు సంజన షాపింగ్ నిమిత్తం ఈ నెల 30న బంజారాహిల్స్ రోడ్ నంబర్ 10కు వచ్చింది. కారు పార్కింగ్‌లో పెట్టి ఆమె షాపింగ్ పూర్తి చేసుకొని తిరిగి వచ్చి చూడగా ముందు సీట్లో ఉన్న బ్యాగులు కనిపించలేదు. బ్యాగులో రూ.25 వేల విలువచేసే ఆపిల్ ఎయిర్ ఫోన్స్, చార్జర్, పవర్ బ్యాంకు, క్రెడిట్ కార్డులు ఉన్నాయి. బాధితురాలి ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వాట్సాప్ డీపీలో ఫొటో మార్చి.. మహిళను ఏమార్చి


- రూ.2 లక్షలు కాజేసిన సైబర్ నేరగాడు

హైదరాబాద్ సిటీ, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): వాట్సాప్ డీపీలో కజిన్ ఫొటో ఉండటంతో ఫోన్ చేసింది అమెరికాలో ఉన్న తన అన్నయ్య అని భావించిన నగర మహిళ రూ.2 లక్షలు మోసపోయింది. నగరానికి చెందిన మహిళ(50)కు వాట్సప్ కాల్ వచ్చింది. కొత్త నంబర్ అయినా వాట్సాప్ ప్రొఫైల్‌లో తన కజిన్ ఫొటో ఉండటంతో అతడే అని భావించి మాట్లాడింది. ఫోన్ చేసిన సైబర్ నేరగాడు కజిన్ పేరు చెప్పి, పరిచయస్తుడిలా మాట్లాడాడు. వెంటనే అత్యవసరంగా ఇండియాలో ఉన్న వ్యక్తికి డబ్బు పంపాలని, రేపటికల్లా ఇచ్చేస్తాననని నమ్మబలికాడు. అతడి మాటలు నమ్మిన మహిళ గూగుల్‌పే ద్వారా రూ.1లక్ష, బ్యాంక్ ఖాతా ద్వారా మరో రూ.1 లక్ష అతడు సూచించిన ఖాతాలకు పంపించింది. మళ్లీ ఫోన్ చేసిన సైబర్ నేరగాడు ఇంకా డబ్బు పంపాలని కోరడంతో అనుమానం వచ్చి, కజిన్‌కు ఫోన్ చేసింది. ఆ తర్వాత మోసపోయానని గ్రహించిన బాధితురాలు సైబర్ క్రైం ఠాణాలో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

స్పెయిన్ దేశస్థులను ఆకర్షిస్తున్న మసీదు

- ఆ దేశ శైలిలో నిర్మించడమే కారణం
- భారత్‌లో ఈ తరహా మసీదు ఇదొక్కటే

బేగంపేట, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): నగర సందర్శనకు వచ్చే స్పెయిన్ పర్యాటకులు బేగంపేటకు రాకుండా వెళ్లడం లేదు. ఇక్కడ ఉన్న ఓ మసీదే అందుకు కారణం. స్పెయిన్ దేశంలోని ప్రముఖ మసీదును పోలి ఉన్న మసీదు ఇక్కడ వారికి దర్శనమిస్తుంది. బేగంపేటలోని స్పానిష్ మసీదును సందర్శించిన వారు తమ దేశంలో ఉన్నట్లు ఆనందపడిపోతారు. భారతదేశంలో ఎక్కడా కనిపించని స్పెయిన్ మోడల్ మసీదు హైదరాబాద్‌లోని బేగంపేట ప్రకాశ్‌నగర్‌లో ఉంది. స్పానిష్ వాస్తు శైలిలో, యురోపియన్ మొగలాయి



మసీదు లోపలి భాగం

అందాలను కలబోసి పాయిగా నవాబు ఇక్కడ ఈ మసీదును అద్భుత నైపుణ్యంతో నిర్మించారు. సుమారు 120 సంవత్సరాలు గడిచినా ఈ మసీదు చెక్కు చెదరలేదు. 1897 సంవత్సరంలో ఈ ప్రాంతంలో ఉన్న పాయిగా వంశీయుల్లో ఐదవ అమీర్, హైదరాబాద్ ప్రధానమంత్రి సర్ వికార్ ఉల్ ఉమ్రా స్పెయిన్ పర్యటనకు వెళ్లారు. అక్కడ అద్భుత వాస్తు నైపుణ్యంతో ఉన్న స్పానిష్ మసీదును చూసి ఇలాంటిదే తమ ప్రాంతంలో నిర్మించాలని సంకల్పించారు. తిరిగి హైదరాబాద్‌కు వచ్చిన అనంతరం ఆ తరహాలోనే ఈ మసీదు నిర్మాణం చేపట్టారు. పాయిగా కుటుంబానికి బేగంపేటలో 1600 ఎకరాల భూములు ఉన్నాయి. ఫలక్‌నుమా ప్యాలెస్ తర్వాత బేగంపేట ప్యాలెస్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. 1897లో ఈ మసీదు నిర్మాణ పనులు ప్రారంభించగా, 1902లో ఆయన మృతిచెందారు. ఆయన కుమారుడు సుల్తాన్ ఉల్ ముల్క్ మసీదు నిర్మాణాన్ని పూర్తి చేశారు. ఈ మసీదు నిర్మాణానికి సుమారు 3 సంవత్సరాల సమయం పట్టింది. తరహా నిర్మాణాన్ని



బేగంపేటలోని స్పెయిన్ మోడల్ మసీదు

పోలిన మసీదు దేశంలో మరెక్కడా లేకపోవడంతో దీనిని చూసేందుకు సందర్శకులు ఆసక్తి కనబరుస్తున్నారు. ఈ మసీదులో 8 ముఖాలు గల రెండు గుమ్మటాలు ఒక దానిపై ఒకటి ఉంటాయి. పాయిగా పాలకులు తమ కుటుంబ సభ్యులు ప్రార్థనలు చేసుకునేందుకు అప్పట్లో ఈ మసీదును నిర్మించుకున్నారని తెలుస్తోంది. ఈ మసీదు సందర్శనకు స్పెయిన్ దేశస్థులు తరచూ వస్తుంటారని మసీదు ముత్తవల్లి, కస్టోడియన్ ఫయాజ్‌ఖాన్ తెలిపారు.

నియోజకవర్గంలోని రోడ్లను అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్

అమీర్‌పేట, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గం పరిధిలోని అన్ని ప్రాంతాల్లో రహదారులను అభివృద్ధి చేస్తున్నామని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ వెల్లడించారు. శుక్రవారం అమీర్‌పేట డివిజన్‌లోని కుమ్మరిబస్తీలో రూ.30 లక్షల వ్యయంతో చేపట్టనున్న రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం బస్తీలో తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ.. 2014కు ముందు సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని చాలా ప్రాంతాల్లో సరైన రోడ్లు లేవని, ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో రోడ్లపై మురుగు నీరు ప్రవహించేదన్నారు. తాను ఎమ్మెల్యే అయిన తర్వాత రోడ్లను అభివృద్ధి చేయడంతో పాటు ట్రాఫిక్ సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను చెప్పగా.. వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ వెంకటేశ్వర్లు, డీఈ వాసుదేవరెడ్డి, వాటర్ వర్క్స్ జీఎం హరిశంకర్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు నామన సంతోష్, మణి కుమార్, అశోక్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి, ఉత్తమ్ కుమార్, కూతురు నర్సింహ, గుడిగె శ్రీనివాస్ యాదవ్, సుమిత్ సింగ్, పాల్గొన్నారు. సనత్‌నగర్‌లోని ఇండస్ట్రియల్ ప్రాంతంలోని వీరాంజనేయ స్వామి ఆలయంలో వాసవి కన్యకాపరమేశ్వరికి నిర్వహించిన ప్రత్యేక పూజలో ఎమ్మెల్యే తలసాని, కార్పొరేటర్ కొలను లక్ష్మి, పాల్గొన్నారు.



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తలసాని

ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్‌ముదిరాజ్

బంజారాహిల్స్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): ముదిరాజ్ సామాజిక వర్గానికి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం అమీర్‌పేటలోని ఓ హోటల్లో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా బండ ప్రకాష్ ముదిరాజ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల మల్లేశం, రాష్ట్ర నాయకులు తలారి మల్లేశం, పెద్ది విజయ్ కుమార్ తదితరులు హాజరై మాట్లాడారు. 2009లో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి తమ న్యాయమైన ఆకాంక్ష మేరకు ముదిరాజ్‌లను బీసీ ఏలోకి మార్చేందుకు జీవో నంబర్ 15 తీసుకువచ్చారని, అయితే కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించగా ఆ కేసు సుప్రీంకోర్టు వరకు వెళ్లిందని వారు చెప్పారు. సమగ్ర విచారణ అనంతరం సుప్రీంకోర్టు రాష్ట్ర పరిధిలోనే ఈ సమస్యను పరిష్కరించుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అప్పటి నుంచి సమస్య పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కరీంనగర్ డిక్లరేషన్‌లో కాంగ్రెస్ హామీ ఇచ్చినందునే తమ సామాజికవర్గ ప్రజలు కాంగ్రెస్‌కు మద్దతు పలికారని చెప్పారు. ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రాకపోతే ప్రత్యక్ష కార్యచరణ రూపొందించుకొని ముందుకు సాగుతామని స్పష్టం చేశారు.



సమావేశంలో పాల్గొన్న బండ ప్రకాష్ ముదిరాజ్, గుర్రాల మల్లేశం, తలారి మల్లేశం తదితరులు



మధురానగర్ కాలనీలో గద్దర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



గద్దర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకురాలు హబీబా సుల్తానా తదితరులు

ఘనంగా గద్దర్ జయంతి వేడుకలు

పంజాగుట్ట, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): ప్రజా యుద్ధనౌక, గద్దర్ సాంస్కృతిక మేధావి అని పలువురు కొనియాడారు. శుక్రవారం వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని మధురానగర్ కాలనీలో గద్దర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కామ్రేడ్ సత్యనారాయణ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో మధురానగర్ కాలనీ అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి, సీపీఎం జూబ్లీహిల్స్ జోన్ కన్వీనర్ రాపర్తి అశోక్, టీడీపీ వెంగళరావునగర్ డివిజన్ అధ్యక్షుడు మల్లికార్జున్ నాయుడు, ఈశ్వర్, సోమేశ్, రుద్రమ నాయుడు, రమణ, రమేష్ తదితరులు పాల్గొని గద్దర్ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

బోరబండలో..

బోరబండ, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): గద్దర్ జయంతి వేడుకలను బోరబండ సైట్-2 కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నగర నాయకురాలు హబీబా సుల్తానా గద్దర్ చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ సిబ్బందితో సీపీ సీవీ ఆనంద్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శంకర్‌రెడ్డి

ఉద్యోగ విరమణ పొందిన పోలీసులకు సీపీ సత్కారం

హైదరాబాద్ సిటీ, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగ విరమణ పొందిన పోలీసులు ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఆకాంక్షించారు. సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ సిబ్బందికి వీడ్కోలు కార్యక్రమాన్ని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీ ముఖ్య అతిథిగా హాజరై ఉద్యోగ పదవీ విరమణ పొందిన వారికి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుదీర్ఘ కాలం పాటు పోలీస్ ఉద్యోగం చేయడానికి సహకరించిన వారి కుటుంబ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. రిటైర్‌మెంట్ అనంతరం మిగిలిన శేష జీవితం కుటుంబంతో సంతోషంగా గడపాలన్నారు. వారు పోలీసు శాఖకు అందించిన సేవలు ఎంతో విలువైనవని కొనియాడారు. కార్యక్రమంలో జేఏఓ ఉమాకాంత్, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు ఎన్.శంకర్ రెడ్డి, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అత్యాధునిక వైద్య సేవలు

- కాంగ్రెస్ నాయకురాలు కోట నీలిమ

అమీర్‌పేట, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి గోషామహల్ స్టేడియంలో ఆస్పత్రి నిర్మాణానికి భూమిపూజ చేయడం శుభ పరిణామం అని పీసీసీ ప్రధాన కార్యదర్శి, సనత్‌నగ‌ర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ డాక్టర్ కోట నీలిమ అన్నారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. శిథిలావస్థకు చేరిన ఉస్మానియా ఆసుపత్రికి ప్రత్యామ్నాయంగా నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ), ఇండియన్ పబ్లిక్ హెల్త్ స్టాండర్డ్స్ (ఐపీహెచ్) ప్రమాణాలకు అనుగుణంగా ఇది రూపుదిద్దుకోనుందన్నారు. 29 ప్రధాన, 12 చిన్న శస్త్రచికిత్స థియేటర్లు, రోబోటిక్ సర్జరీలు, ట్రాన్స్‌ప్లాంట్ థియేటర్ లాంటి అత్యాధునిక సదుపాయాలు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు

పార్ట్ టైం ఉద్యోగం పేరుతో మహిళకు టోకరా

బంజారాహిల్స్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): పార్ట్ టైం ఉద్యోగం పేరుతో వాట్సాప్‌లో వచ్చిన మెసేజ్‌తో ఓ మహిళ రూ.98 వేలు మోసపోయింది. నవోదయ కాలనీకి చెందిన ఎన్.సర్వాణి సాయి అపురూప ఫోన్‌కు ఈ నెల 24న వాట్సాప్‌లో పార్ట్ టైం జాబ్ అని, ఇంటి నుంచే చేసుకోవచ్చని మెసేజ్ వచ్చింది. అది ఓపెన్ చేసిన ఆమె అవతలి వ్యక్తుల సూచనల మేరకు పలు దఫాలుగా రూ.98 వేలు పంపించింది. అయినప్పటికీ సైబర్ నెరగాళ్లు మరిన్ని డబ్బులు కట్టాలని ఒత్తిడి చేయడంతో మోసపోయినట్లు గ్రహించి జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సైబర్ బాధితులకు ఊరట

- రూ.1.37 కోట్లు బాధితుల ఖాతాల్లో జమ
- జనవరిలో నమోదైన కేసుల్లో రికవరీ

హైదరాబాద్ సిటీ, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులకు నగర సైబర్ క్రైం పోలీసులు కొంత మేర ఊరట కలిగించారు. పలు కేసుల దర్యాప్తులో సైబర్ నేరగాళ్లకు చెందిన ఖాతాలను ఫ్రీజ్ చేసిన అధికారులు ఈ డబ్బును కోర్టు ఆదేశాల మేరకు బాధితుల ఖాతాల్లో జమ చేయించారు. జనవరి నెలలో నమోదైన 20 కేసులకు సంబంధించి రూ.1,37,61,261 నగదును బాధితులకు అందజేశారు. స్టాక్ ట్రేడింగ్ పేరుతో సైబర్ నేరగాళ్ల వలలో చిక్కి డబ్బులు కోల్పోయిన 11 మంది బాధితులకు రూ.54,91550, డిజిటల్ అరెస్ట్ మోసంలో డబ్బులు కోల్పోయిన ఐదుగురి ఖాతాల్లో రూ26,82,741, విదేశాల్లో ఉద్యోగం పేరుతో సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వ్యక్తికి రూ1,51,300, ప్రముఖ కంపెనీల పేరు చూసి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వ్యక్తికి రూ.48,19,670, కస్టమర్ కేర్ మోసాల బారినపడ్డ మరో ఇద్దరికి రూ.6,16,000 నగదు వారి ఖాతాల్లో జమ చేయించారు.

భారతీయ సంస్కృతిని కాపాడుకోవాలి

- ఎంపీ తేజస్వీ సూర్య

బంజారాహిల్స్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మహారాష్ట్ర ఎంపీ తేజస్వీ సూర్య అన్నారు. మాదాపూర్ సీసీఆర్‌టీ క్యాంపస్‌లో శంకరానంద కళాక్షేత్రం, నాట్యారంభ సంస్థల ఆధ్వర్యంలో కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న రామాయణ కల్పవృక్షం సంగీత, నృత్య మహోత్సవాన్ని ఆయన ప్రారంభించారు. తేజస్వీ సూర్య మాట్లాడుతూ.. రామాయణం, భాగవతం తదితర ఇతిహాసాలను భావితరాలకు అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమం మూడు రోజుల పాటు జరగనుంది.



తేజను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ కవిత

తెలంగాణ జాగృతి నాయకుడు తేజను పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత

ఖైరతాబాద్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో బాధపడుతున్న తెలంగాణ జాగృతి నాయకుడు, ఖైరతాబాద్ బీఆర్ఎస్ నేత తేజ చౌదరిని తెలంగాణ జాగృతి నిర్వాహకురాలు, ఎమ్మెల్సీ కవిత పరామర్శించారు. ఖైరతాబాద్ రాజ్‌నగర్‌లోని తేజ ఇంటికి కవిత శుక్రవారం వెళ్లి ఆయన యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వెన్నుముక ఎల్ 4, ఎల్ 5లలో ఇబ్బందుల వల్ల ఇటీవల తేజకు ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో శస్త్ర చికిత్స జరిగింది. ఈ నేపథ్యంలో కవిత అతడిని పరామర్శించారు.



అమెరికాలో అవకాశాల గురించి వివరిస్తున్న ఫ్రాంక్

భారతీయులకు అమెరికాలో మెరుగైన ఉపాధి అవకాశాలు

- యూఎస్ కాన్సులేట్ పొలిటికల్ అండ్ ఎకనమిక్ అడ్వైజర్ ఫ్రాంక్

బంజారాహిల్స్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): అమెరికా యూనివర్సిటీలలో విద్యనభ్యసిస్తున్న, అభ్యసించాలనుకుంటున్న విద్యార్థులకు భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని యూఎస్ కాన్సులేట్ పొలిటికల్ అండ్ ఎకనమిక్ అడ్వైజర్ ఫ్రాంక్ టెలుటో అన్నారు. బంజారాహిల్స్‌లోని ఓ హోటల్లో గ్లోబల్ ట్రీ సంస్థ ఆధ్వర్యంలో అమెరికా ఎడ్యుకేషన్ ఫెయిర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఫ్రాంక్ మాట్లాడుతూ.. ట్రంప్ అధ్యక్షుడిగా వచ్చిన తర్వాత కొత్తగా వచ్చిన నిబంధనలు ఏమీ లేవని, పాత నిబంధనలనే అమలు చేస్తున్నారన్నారు. విద్యార్థులకు క్యాంపస్ లోపల వచ్చే పార్ట్ టైం ఉద్యోగాలు లీగల్ అని, క్యాంపస్ బయట చేసే ఉద్యోగాలు లీగల్ కాదన్నారు. ఈ నిబంధనను మాత్రమే కఠినతరం చేస్తున్నారని ఆయన అన్నారు. విద్యార్థులకు సంబంధించిన ఎఫ్ఎస్, ఓపీటీ, సీపీటీ వంటి రూల్స్ ఏవీ మారలేదన్నారు. గ్లోబల్ ట్రీ ఫౌండర్ శుభకర్ మాట్లాడుతూ.. ట్రంప్ మేకిన్ అమెరికా నినాదం వల్ల మన దేశ విద్యార్థులకు సైతం ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు.

ప్రజావాణికి 9,307 అర్జీలు

బేగంపేట, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణికి 9,307 దరఖాస్తులు వచ్చాయి. ప్రజావాణి ఇన్‌చార్జి డా. చిన్నారెడ్డి, నోడల్ అధికారి దివ్య ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి వారి సమస్యలు తెలుసుకున్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు 211, విద్యుత్‌కు 160, రెవెన్యూకు 43, ప్రవాసి ప్రజావాణికి ఒకటి వచ్చాయి. ఇందిరమ్మ ఇళ్ల కోసం 7,100 దరఖాస్తులు, రేషన్ కార్డుల కోసం 1,736 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.



ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తున్న డా. చిన్నారెడ్డి



బోయిన్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్‌ను కలిసిన రిటైల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ

రిటైల్ మార్కెట్ అభివృద్ధికి సహకరించండి

బోయిన్‌పల్లి, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): బోయిన్‌పల్లి మార్కెట్ యార్డు రాష్ట్రంలో అతిపెద్ద వ్యవసాయ కూరగాయల మార్కెట్ యార్డు. దీని పక్కనే ఉన్న రిటైల్ మార్కెట్‌లో సమస్యలను పరిష్కరించాలని మేడ్చల్ జిల్లా బీజేపీ కన్వీనర్, రిటైల్ మార్కెట్ అసోసియేషన్ కమిటీ చైర్మన్ మక్కల సత్యనారాయణ ఆకాంక్షించారు. బోయిన్‌పల్లి అంబేడ్కర్ వ్యవసాయ కూరగాయల మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన ఆనంద్‌బాబును శుక్రవారం రిటైల్ కూరగాయల మార్కెట్ చైర్మన్ మక్కాల సత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకులు, మాజీ మార్కెట్ సభ్యులతో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. అనంతరం మార్కెట్‌లో జరుగుతున్న వ్యాపారాలు, రైతుల విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా మక్కల సత్యనారాయణ మాట్లాడుతూ గతంలో ఏర్పడిన సమస్యలు దృష్టిలో పెట్టుకుని మార్కెట్ యార్డుకు వచ్చే రైతులకు మోసం జరగకుండా చూడడంతో పాటు వారికి కల్పించే సదుపాయాలపై చైర్మన్ ఎప్పటికప్పుడు తెలుసుకుని ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరారు. ముఖ్యంగా రిటైల్ మార్కెట్‌ను కూడా పూర్తిస్థాయిలో అభివృద్ధిచేసి సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. మార్కెట్ అన్నిరంగాలలో అభివృద్ధి పరిచేందుకు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బాల్‌రాజు, బీఆర్ఎస్ నాయకులు నాగేష్, రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రేపు పదవ తరగతి విద్యార్థులకు గణిత పరీక్ష

పద్మారావునగర్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): పద్మారావునగర్‌లోని శ్రీ సాయి విజ్ఞాన భారతి జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2 వ తేదీ ఆదివారం పదవ తరగతి విద్యార్థులకు గణిత మోడల్ పరీక్ష నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సాయిబాబా తెలిపారు. పరీక్ష సమయం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షా కేంద్రాలుగా బాలురకు సీతాఫల్‌మండిలోని శ్రీసాయి విద్యావికాస్ జూనియర్ డిగ్రీ కళాశాల, బాలికలకు శ్రీసాయి విజ్ఞాన్ భారతి జూనియర్, డిగ్రీ కళాశాలలో నిర్వహించడం జరుగుతుందని, మొదటి, ద్వితీయ, తృతీయ విజేతలకు 5 వేలు, 4 వేలు, 3 వేల నగదు బహుమతులు, వాటితో పాటుగా ప్రతీ పాఠశాలలో టాపర్‌గా నిలిచిన వారికి బహుమతిని ఫిబ్రవరి 24వ తేదీన హరిహరా కళాభవన్‌లో జరిగే కార్యక్రమంలో అందజేయబడుతుందని తెలిపారు.



సికింద్రాబాద్ ఇన్‌చార్జి శ్రీనివాస్‌కుమార్ సమక్షంలో టీడీపీలో చేరిన యువకులు

టీడీపీకి పూర్వవైభవం తీసుకువస్తాం

● వల్లారపు శ్రీనివాస్‌కుమార్

బౌద్ధనగర్, జనవరి 31(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీకి పూర్వవైభవం తీసుకువస్తామని ఆ పార్టీ సికింద్రాబాద్ ఇన్‌చార్జి వల్లారపు శ్రీనివాస్‌కుమార్ అన్నారు. శుక్రవారం బౌద్ధనగర్‌లో సీతాఫల్‌మండి డివిజన్ మాజీ అధ్యక్షుడు జీవీ కృష్ణ ఆధ్వర్యంలో పలువురు యువకులు వల్లారపు సమక్షంలో టీడీపీలో చేరారు. టీడీపీ కండువాలు వేసి వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విజన్‌కి ఆకర్షితులై యువత టీడీపీ వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. రెండు తెలుగురాష్ట్రాలు భారతదేశ అభివృద్ధిలో ముందుండాలనేది చంద్రబాబునాయుడి చిరకాల కోరిక అన్నారు. ప్రపంచదేశాల్లో తెలుగువారి ఘనకీర్తిని చాటేలా యువత ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పి.విజయ్‌కుమార్, చిరంజీవిరాజు, శశిరేఖ, బండి మురళి, చంద్రమోహన్‌నాయుడు, విజయ్, టైలర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



వసంత లక్ష్మికి ఆత్మీయ వీడ్కోలు పలుకుతున్న తోటి ఉద్యోగులు

రైల్వేలో 119 మంది ఉద్యోగ విరమణ

చిలకలగూడ, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్‌లో వివిధ హోదాల్లో విధులు నిర్వహిస్తున్న 119 మంది ఉద్యోగులు శుక్రవారం ఉద్యోగ విరమణ చేశారు. హెడ్‌క్వార్టర్స్ సికింద్రాబాద్, హైదరాబాద్ డివిజన్లతో పాటు లాలాగూడ వర్క్‌షాపులో వీరు పని చేశారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, కార్మికులకి ఆత్మీయ వీడ్కోలు పలుకుతు సికింద్రాబాద్‌లోని రైల్వే కార్యాలయాలు సందడిగా మారాయి. పదవీ విరమణ చేసిన వారికి రావలసిన గ్రాట్యుటీ, లీవ్ సాలరీ, పిఫ్ తదితర బకాయిలు వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తు వారికి అందే పెన్షన్ వివరాల పత్రాలు అందజేశారు.



డీఎంఈని కలిసిన గాంధీ నర్సింగ్ కాలేజీ టీచర్లు

డీఎంఈని కలిసిన గాంధీ నర్సింగ్ కాలేజీ టీచర్లు

అడ్డగుట్ట, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ గాంధీ స్కూల్ ఆఫ్ నర్సింగ్ కాలేజీ ట్యూటర్లు, టీచర్లు అరుణ, ప్రమీలా దేవి, ధరణిదేవిలు శుక్రవారం డీఎంఈ నరేందర్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. గాంధీ స్కూల్ ఆఫ్ నర్సింగ్‌పై పలు అంశాలపై డీఎంఈకి వివరించారు.


దంపతులపై పోకిరీల దాడి.. కేసు నమోదు

బంజారాహిల్స్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): తమ ఇంటి ముందు కూర్చోవద్దని వారించినందుకు కొంతమంది పోకిరీలు దంపతులపై బెల్టుతో దాడి చేయడంతో పాటు ఇంటి అద్దాలను పగులగొట్టారు. షేక్‌పేట ఖుతుబ్‌షాహీ ట్యూబ్స్‌లో నివసించే ఖాతీజా బేగం, నదీమ్ మహమ్మద్ భార్యాభర్తలు. ఈ నెల 30న ఖాదీజా బేగంకు కడుపునొప్పి, వాంతులు కావడంతో ఆమెను భర్త ఆసుపత్రికి తీసుకువెళ్లి తిరిగి రాత్రి ఇంటికి వచ్చారు. తమ ఇంటి ఎదురుగా గుర్తు తెలియని నలుగురు పోకిరీలు కూర్చుని ఉండడం గమనించిన నదీమ్ వారిని వెళ్లిపోవాల్సిందిగా కోరాడు. ఈ విషయంలో పోకిరీలు నదీమ్ మధ్య గొడవ జరిగింది. పోకిరీలకు మద్దతుగా ఆమన్, అబూ షేర్ అనే ఇద్దరు వచ్చి నదీమ్, ఖాతీజా బేగంతో బెల్టుతో దాడి చేశారు. అడ్డుకోబోయిన మోహిని అహ్మద్‌ను సైతం కొట్టడంతో పాటు ఇంటి కిటికీ అద్దాలను ధ్వంసం చేశారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఫిలింనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

స్పెయిన్ దేశస్థులను ఆకర్షిస్తున్న మసీదు

● ఆ దేశ శైలిలో నిర్మించడమే కారణం
● భారత్‌లో ఈ తరహా మసీదు ఇదొక్కటే

బేగంపేట, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): నగర సందర్శనకు వచ్చే స్పెయిన్ పర్యాటకులు బేగంపేటకు రాకుండా వెళ్లడం లేదు. ఇక్కడ ఉన్న ఓ మసీదే అందుకు కారణం. స్పెయిన్ దేశంలోని ప్రముఖ మసీదును పోలి ఉన్న మసీదు ఇక్కడ వారికి దర్శనమిస్తుంది. బేగంపేటలోని స్పానిష్ మసీదును సందర్శించిన వారు తమ దేశంలో ఉన్నట్లు ఆనందపడిపోతారు. భారతదేశంలో ఎక్కడా కనిపించని స్పెయిన్ మోడల్ మసీదు హైదరాబాద్‌లోని బేగంపేట ప్రకాశ్‌నగర్‌లో ఉంది. స్పానిష్ వాస్తు శైలిలో, యురోపియన్ మొగలాయి



మసీదు లోపలి భాగం

అందాలను కలబోసి పాయిగా నవాబు ఇక్కడ ఈ మసీదును అద్భుత నైపుణ్యంతో నిర్మించారు. సుమారు 120 సంవత్సరాలు గడిచినా ఈ మసీదు చెక్కు చెదర లేదు. 1897 సంవత్సరంలో ఈ ప్రాంతంలో ఉన్న పాయిగా వంశీయుల్లో ఐదవ అమీర్, హైదరాబాద్ ప్రధానమంత్రి సర్ వికార్ ఉల్ ఉమ్రా స్పెయిన్ పర్యటనకు వెళ్లారు. అక్కడ అద్భుత వాస్తు నైపుణ్యంతో ఉన్న స్పానిష్ మసీదును చూసి ఇలాంటిదే తమ ప్రాంతంలో నిర్మించాలని సంకల్పించారు. తిరిగి హైదరాబాద్‌కు వచ్చిన అనంతరం ఆ తరహాలోనే ఈ మసీదు నిర్మాణం చేపట్టారు. పాయిగా కుటుంబానికి బేగంపేటలో 1600 ఎకరాల భూములు ఉన్నాయి. ఫలక్‌నుమా ప్యాలెస్ తర్వాత బేగంపేట ప్యాలెస్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. 1897లో ఈ మసీదు నిర్మాణ పనులు ప్రారంభించగా, 1902లో ఆయన మృతిచెందారు. ఆయన కుమారుడు సుల్తాన్ ఉల్ ముల్క్ మసీదు నిర్మాణాన్ని పూర్తి చేశారు. ఈ మసీదు నిర్మాణానికి సుమారు 3 సంవత్సరాల సమయం పట్టింది. తరహా నిర్మాణాన్ని



బేగంపేటలోని స్పెయిన్ మోడల్ మసీదు

పోలిన మసీదు దేశంలో మరెక్కడా లేకపోవడంతో దీనిని చూసేందుకు సందర్శకులు ఆసక్తి కనబరుస్తున్నారు. ఈ మసీదులో 8 ముఖాలు గల రెండు గుమ్మటాలు ఒక దానిపై ఒకటి ఉంటాయి. పాయిగా పాలకులు తమ కుటుంబ సభ్యులు ప్రార్థనలు చేసుకునేందుకు అప్పట్లో ఈ మసీదును నిర్మించుకున్నారని తెలుస్తోంది. ఈ మసీదు సందర్శనకు స్పెయిన్ దేశస్థులు తరచూ వస్తుంటారని మసీదు ముత్తవల్లి, కస్టోడియన్ ఫయాజ్‌ఖాన్ తెలిపారు.

ఆర్‌యూబీ వద్ద సూచిక బోర్డుల ఏర్పాటు

అడ్డగుట్ట, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): తుకారాంగేట్ ఆర్‌యూబీ మీదుగా వెళ్లాలంటనే వాహనదారులు భయపడుతున్నారు. నిత్యం ట్రాఫిక్ సమస్యతో ప్రమాదాలు జరుగుతున్నాయి. బీజేపీ సీనియర్ నాయకుడు నర్సింగ్‌రావుతో పాటు బీజేపీ నేతలు రెండు రోజుల క్రితం మారేడుపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్‌కు వినతిపత్రం సమర్పించారు. స్పందించిన ఆయన శుక్రవారం సాయంత్రం తుకారాంగేట్ ఆర్‌యూబీని సందర్శించారు. వాహనదారులు ఇబ్బందులపై సమీక్షించారు. ఈ సందర్భంగా బీజేపీ నేత నర్సింగ్‌రావు నేతృత్వంలో కొత్త సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు.



తుకారాంగేట్ ఆర్‌యూబీని సందర్శించిన మహంకాళి ట్రాఫిక్ సీఐ భాస్కర్, బీజేపీ నేతలు

నిబంధనలు పాటించండి: ట్రాఫిక్ సీఐ

తుకారాంగేట్ ఆర్‌యూబీ వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడకుండా బస్తీవాసులతో పాటు బీజేపీ నేతలు సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం సంతోషకర విషయమని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్ అన్నారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకునేందుకు చర్యలు తీసుకుంటామని, ఎవరైనా సరే సూచిక బోర్డుల ప్రకారం వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సీఐ సూచాంచారు. మీలో మార్పు వచ్చేంత వరకు కొంత కష్టం అయినప్పటికీ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందన్నారు.

పిల్లల్ని యాచకులుగా మార్చకండి.. బడిలో చేర్పించండి

● రైల్వే కోర్టు జడ్జి మహ్మద్ గౌస్ పాషా

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): మీ పిల్లల్ని చక్కగా ప్రభుత్వ బడిలో చేర్పించండి యాచకులుగా మార్చకండి అంటూ రైల్వే కోర్టు జడ్జి మహ్మద్ గౌస్ పాషా సూచించారు. శుక్రవారం నాంపల్లి రైల్వే స్టేషన్‌లో నాంపల్లి ఆర్పీఎఫ్ సీఐ కల్పన ఆధ్వర్యంలో నాంపల్లి రైల్వే స్టేషన్‌లో ఆయన పర్యటించారు. ప్లాట్ ఫాంపై అడుక్కుంటున్న చిన్నారులందరిని ఒక చోటుకు పిలిపించి చిన్నపిల్లల నుంచి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఆకలి మంటల కోసం యాచకులుగా మారుతున్నారని, ఏది ఏమైనా మీ పిల్లల్ని ప్రభుత్వ బడుల్లో చేర్పించి మంచి చదువు చెప్పిండంటూ యాచకుల పిల్లల తల్లిదండ్రులకు సూచించారు.

మీలాంటి వాళ్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యను అందించడమే గాకుండా చదువుకునేందుకు కావాల్సిన స్కూల్ డ్రెస్, బుక్స్, ఇతర



చిన్నారితో కరచాలం చేస్తున్న రైల్వే కోర్టు జడ్జి మహ్మద్ గౌస్ పాషా

వస్తువులు అందిస్తుందన్నారు. మీ పిల్లల్ని బడికి పంపించి బాధ్యత తీసుకోవాలన్నారు. మంచి భవిష్యత్‌ను మీ పిల్లలకు కల్పించాలని యాచకులను కోరారు.

బోయిన్‌పల్లిలో సమస్యలు పరిష్కరించాలి

● టీఆర్ఎస్ నాయకుడు టింకుగౌడ్

బోయిన్‌పల్లి, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని బోయిన్‌పల్లి ప్రాంతంలో సమస్యలను పరిష్కరించడంతో పాటు నకిలీ డాక్టర్లను పెట్టుకుని ఆస్పత్రులు నడిపిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఆస్పత్రిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కంటోన్మెంట్ టీఆర్ఎస్ నాయకుడు టింకుగౌడ్ శుక్రవారం కంటోన్మెంట్ బోర్డు సీఈవోను కలిసి వినిపత్రాన్ని సమర్పించారు. దీనికి సానుకూలంగా స్పందించిన సీఈవో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని తెలియజేసినట్టు టింకు గౌడ్ వెల్లడించారు. ఈ సందర్భంగా టింకు గౌడ్ మాట్లాడుతూ బోయిన్‌పల్లిలోని వీఆర్ ఆస్పత్రి నకిలీ డాక్టర్లతో నడిపిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ డబ్బులు సంపాదిస్తున్నారని సీఈవో దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు. బోయిన్‌పల్లిలో డ్రైనేజీ మంచినీటి సరఫరా ప్రధాన రహదారులు వీధిలైట్లు ఏర్పాటు సరిగా లేవని, వీటి విషయంలో అధికారులు పునరాలోచించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయనను కోరారు. ముఖ్యంగా బోయిన్‌పల్లిలోని వీఆర్ ఆస్పత్రిలో అనేక సమస్యలు ఉన్నాయని, ఈ ఆస్పత్రిలో మధుసూదన్ గౌడ్ అనే వ్యక్తి ఆస్పత్రి యాజమాన్యం, వైద్యులు నిర్లక్ష్యం వల్లే మరణించాడని ఆరోపించారు. ఈ ఆస్పత్రి వల్ల అనేక మంది అమాయక ప్రజలు ప్రాణాలు పోతున్నాయని, అంతేకాకుండా ప్రమాదకరంగా ఆస్పత్రి భవనంపైన పెంట్ హౌస్ నిర్మించి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాడని, ఆస్పత్రి వద్ద ఎలాంటి పార్కింగ్ సదుపాయాలు లేవని, అంబులెన్స్ సౌకర్యం కూడా సరిగాలేదని సీఈవోకు వివరించినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన సీఈవో బోయిన్‌పల్లిలోని సమస్యలతో పాటు వీఆర్ ఆస్పత్రిపై కూడా కఠిన చర్యలు తీసుకోనున్నట్లు హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో అడ్వొకేట్ సులేమాన్, అజేయ్, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కంటోన్మెంట్ సీఈవో మధుకర్ నాయక్‌కు వినతిపత్రం అందజేస్తున్న టీఆర్ఎస్ నాయకుడు టింకు గౌడ్, అడ్వొకేట్ సులేమాన్

నియోజకవర్గంలోని రోడ్లను అభివృద్ధి చేస్తా

● ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్

అమీర్‌పేట, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గం పరిధిలోని అన్ని ప్రాంతాల్లో రహదారులను అభివృద్ధి చేస్తున్నామని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ వెల్లడించారు. శుక్రవారం అమీర్‌పేట డివిజన్‌లోని కుమ్మరిబస్తీలో రూ.30 లక్షల వ్యయంతో చేపట్టనున్న రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం బస్తీలో తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ.. 2014కు ముందు సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని చాలా ప్రాంతాల్లో సరైన రోడ్లు లేవని, ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో రోడ్లపై మురుగు నీరు ప్రవహించేదన్నారు. తాను ఎమ్మెల్యే అయిన తర్వాత రోడ్లను అభివృద్ధి చేయడంతో పాటు ట్రాఫిక్ సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను చెప్పగా.. వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ వెంకటేశ్వర్లు, డీఈ వాసుదేవరెడ్డి, వాటర్ వర్క్స్ జీఎం హరిశంకర్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు నామన సంతోష్, మణికుమార్, అశోక్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి, ఉత్తమ్ కుమార్, కూతురు నర్సింహ, గుడిగె శ్రీనివాస్ యాదవ్, సుమిత్ సింగ్, పాల్గొన్నారు. సనత్‌నగర్‌లోని ఇండస్ట్రియల్ ప్రాంతంలోని వీరాంజనేయ స్వామి ఆలయంలో వాసవి కన్యకాపరమేశ్వరికి నిర్వహించిన ప్రత్యేక పూజలో ఎమ్మెల్యే తలసాని, కార్పొరేటర్ కొలను లక్ష్మి, పాల్గొన్నారు.



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తలసాని

కారులో పెట్టిన బ్యాగులు మాయం

బంజారాహిల్స్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): కారులో పెట్టిన బ్యాగులు మాయమైన ఘటన బంజారా హిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. మాదాపూర్ డీఎస్ఆర్ ఫార్చ్యూన్ ప్రైమ్ అపార్టుమెంట్స్‌లో నివసించే కోనేరు సంజన షాపింగ్ నిమిత్తం ఈ నెల 30న బంజారాహిల్స్ రోడ్ నంబర్ 10కు వచ్చింది. కారు పార్కింగ్‌లో పెట్టి ఆమె షాపింగ్ పూర్తి చేసుకొని తిరిగి వచ్చి చూడగా ముందు సీట్లో ఉన్న బ్యాగులు కనిపించలేదు. బ్యాగులో రూ.25 వేల విలువచేసే ఆపిల్ ఎయిర్ ఫోన్స్, చార్జర్, పవర్ బ్యాంకు, క్రెడిట్ కార్డులు ఉన్నాయి. బాధితురాలి ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పార్ట్ టైం ఉద్యోగం పేరుతో మహిళకు టోకరా

బంజారాహిల్స్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): పార్ట్ టైం ఉద్యోగం పేరుతో వాట్సాప్‌లో వచ్చిన మెసేజ్‌తో ఓ మహిళ రూ.98 వేలు మోసపోయింది. నవోదయ కాలనీకి చెందిన ఎన్.సర్వాణి సాయి అపురూప ఫోన్‌కు ఈ నెల 24న వాట్సాప్‌లో పార్ట్ టైం జాబ్ అని, ఇంటి నుంచే చేసుకోవచ్చని మెసేజ్ వచ్చింది. అది ఓపెన్ చేసిన ఆమె అవతలి వ్యక్తుల సూచనల మేరకు పలు దఫాలుగా రూ.98 వేలు పంపించింది. అయినప్పటికీ సైబర్ నేరగాళ్లు మరిన్ని డబ్బులు కట్టాలని ఒత్తిడి చేయడంతో మోసపోయినట్లు గ్రహించి జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నేడు ఆనంద బుద్ధ విహార్ ఆలయం వద్ద ధర్నా

అడ్డగుట్ట, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ తుకారాంగేట్ బుద్ధనగర్‌లో ఉన్న 51 ఏళ్ల చరిత్ర ఉన్న "ఆనంద్ బుద్ధ విహార్" ఆలయం ఎదుట శనివారం ధర్నా చేస్తున్నామని తుకారాంగేట్ బుద్దిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు నవీన్ తపన్ బరువా తెలిపారు. తుకారాంగేట్‌లోని ఆనంద్ బుద్ధ విహార్ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలయానికి అనుబంధమైన మహేంద్రహిల్స్‌లో ఉన్న బుద్ధ ఆలయంలో ఉన్న కొందరు వ్యక్తులు తుకారాంగేట్‌లో ఉన్న ఆలయానికి ఎలాంటి నిధులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడంతో ఆలయం అభివృద్ధి లేకుండాపోయింది. మహేంద్రాహిల్స్‌లో ఉన్న ఆలయానికి కోట్ల నిధులు వస్తున్నా తుకారాంగేట్‌లో ఉన్న ఆలయానికి ఇప్పటి వరకు అభివృద్ధికి నిధులు ఇవ్వకుండా తాత్సారం చేస్తున్నారు. తాతల నాటి ఆలయంలో తాము నిత్యం పూజలు చేస్తున్నామని, చిన్నగుడిలోనే పూజలు జరుగుతున్నాయని, ఇప్పటి వరకు ఈ ఆలయానికి నిధులు ఇవ్వకపోగా మహేంద్రాహిల్స్‌లోని బుద్ధ ఆలయ నిర్వాహకులు పెత్తనం చేలాయిస్తున్నారన్నారు. తాము శనివారం తుకారాంగేట్‌లో ఉన్న ఆలయం ఎదుట ధర్నా చేస్తున్నామన్నారు. తమకు న్యాయం చేయాలని కోరారు.



వాసవి కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవ పూజలో పాల్గొన్న మహిళలు

ఘనంగా కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ పూజ

అడ్డగుట్ట, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ఆర్యవైశ్య సంఘం తుకారాంగేట్ అధ్యక్షుడు నాగబండి శ్రీకాంత్ ఆధ్వర్యంలో శుక్రవారం తుకారాగేట్ ఇందిరాలక్ష్మీనగర్ బస్తీలో ఉన్న మహంకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఏవోకు వినతిపత్రం అందిస్తున్న ప్రగతిశీల యువజన, మహిళ సంఘాల నాయకులు

ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య సదుపాయాలు మెరుగుపరచాలి

● ప్రగతిశీల యువజన సంఘం నాయకులు

రెజిమెంటల్‌బజార్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆస్పత్రుల్లో సమస్యలు పరిష్కరించాలని, ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల ఫీజుల దోపిడీని అరికట్టాలని ప్రగతిశీల యువజన సంఘం, ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు హైదరాబాద్ జిల్లా డీఎంహెచ్ఓ కార్యాలయంలో ఏఓకు వినతిపత్రం అందించారు. శుక్రవారం సికింద్రాబాద్‌లో ఉన్న డీఎంహెచ్ఓ కార్యాలయం ఎదుట నిరసన చేశారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్యులు, నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్స్ ఖాళీలు భర్తీ చేయాలని, జిల్లా ఆస్పత్రులలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు, బస్తీ, ప్రాథమిక, ఏరియా ఆస్పత్రులలో వైద్య సౌకర్యాలు మెరుగుపరచాలని, ఇన్ పేషెంట్లకు మెస్ బిల్ రూ.80 నుంచి రూ.160 కి పెంచాలని,ప్రైవేట్ డయాగ్నొస్టిక్ సెంటర్లపై ప్రభుత్వ నియంత్రణ ఉండాలని డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షులు ప్రదీప్, పీవోడబ్ల్యూ నగర అధ్యక్షులు లక్ష్మీబాయి, వరలక్ష్మి, రవికుమార్, కృష్ణ, కిరణ్, భీమేష్, శ్రీనివాస్, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

వైద్యుడి సెల్‌ఫోన్ అపహరణ

బంజారాహిల్స్, జనవరి 31(ఆంధ్రజ్యోతి): క్యాబ్‌లో వెళ్తున్న వైద్యుడి చేతిలోని సెల్‌ఫోన్‌ను గుర్తుతెలియని యువకులు అపహరించుకుపోయారు. కేరళకు చెందిన డాక్టర్ శ్యామ్ బాలసుబ్రమణ్యం ఓ పరీక్ష రాసేందుకు ఈనెల 15న నగరానికి వచ్చాడు. అదే రోజు క్యాబ్‌లో బంజారా హిల్స్ రోడ్ నంబర్ 12 మీదుగా వెళుతుండగా ఇద్దరు యువకులు వాహనాన్ని అడ్డగించి అతని చేతిలో ఉన్న మొబైల్ లాక్కొని పారిపోయారు. ఆస్పత్రిలో రోగుల సంఖ్య ఎక్కువగా ఉండడంతో కేరళకు వెళ్లిన ఆయన ఈ నెల 30న తిరిగి వచ్చి బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

'లక్ష డప్పుల-వేయి గొంతులు'కు మద్దతు

రెజిమెంటల్‌బజార్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ అమలు కోసం చేపట్టే వేల గొంతుకలు, లక్ష డప్పులు కార్యక్రమానికి తన మద్దతు ఉంటుందని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం ఎమ్మార్పీఎస్ జేఏసీ నాయకులు ఫిబ్రవరి 7వ తేదిన మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియంలో నిర్వహించే వేల గొంతుకలు, లక్ష డప్పులు కార్యక్రమానికి మద్దతు తెలపాలని తలసాని శ్రీనివాస్‌ను కలిసి కరపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జేఏసీ నాయకులు ఏసూరి మహేష్, కె.ఎం కృష్ణ, మల్లేష్, పుల్లూరి మహేందర్, సతీష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



బాధితులకు ఫోన్‌లు అందజేస్తున్న జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరి

చోరీకి గురైన సెల్‌ఫోన్లు బాధితులకు అప్పగింత

బంజారాహిల్స్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): చోరికి గురైన సెల్‌ఫోన్లను జూబ్లీహిల్స్ పోలీసులు తిరిగి బాధితులకు శనివారం అప్పగించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో 15 మంది బాధితులు పలు ప్రాంతాల్లో సెల్ ఫోన్లు పోగొట్టుకున్నారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ కెమెరాలు, ఐఎంఈఐ నంబర్ ద్వారా కనిపెట్టి రికవరీ చేశారు. శనివారం బాధితులకు జూబ్లీహిల్స్ డివిజన్ ఏసీపీ వెంకటగిరి ఫోన్లను అప్పగించారు.

గణపతి ఆలయం హుండీ లెక్కింపు

రెజిమెంటల్‌బజార్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ గణపతి ఆలయం హుండీ ఆదాయం రూ.31,72,432 సమకూరింది. నూటొక్క రోజుల హుండీ ఆదాయాన్ని శుక్రవారం లెక్కించారు. హుండీ లెక్కింపులో ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ శ్రీదేవి, ఈవో రామకృష్ణా రావు, సూపరిండెంట్ నారాయణ మూర్తి, అర్చకులు,సేవకులు పాల్గొన్నారు.